జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం 6 అక్టోబర్ 2026 పేజీలు : 8



ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి

# చర్యలు తీసుకోవాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రజల అర్జీలను స్వీకరించారు. - మిగతా3లో



# రెచ్చిపోయిన ఇసుక మాఫియా..

మోడల్ మార్చిన ఆంధ్ర అక్రమ ఇసుక రవాణా

అధికారుల కళ్ళు కప్పుతున్న అక్రమార్కులు

గతంలో ట్రాక్టర్లు - ఇప్పుడు టాటా ఏసీ లతో ఇసుక రవాణా

చెక్ పోస్టు ఉన్న లేని ఫలితం

రాత్రి పగలు తేడా లేకుండా టాటా ఏసీ లో ఇసుక రవాణా

ఒక్క టాటా ఏసీకి 6000 నుండి 7000 రూపాయలు

ఇకనైనా అధికారులు అడ్డుకట్ట వేస్తారా లేదా చూద్దాం.?

బోనకల్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):

ఆంధ్ర నుండి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా మళ్ళీ జోరు అందుకుంది. గతంలో ట్రాక్టర్లతో ఆంధ్ర నుండి రాత్రిపూట ఇసుక రవాణా బోర్డర్లు దాటి తెలంగాణలోకి ప్రవేశించేవి. గతంలో అధికారుల తనిఖీలు చేయగా ఆంధ్ర అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ లు పట్టు పడడంతో అప్పటి నుంచి కొన్ని రోజులు ఆగిపోయాయి. కానీ ఇప్పుడు అధికారుల కళ్ళు గప్పి అక్రమార్కులు ఎవరికి అనుమానం రాకుండా మోడల్ మార్చారు. - మిగతా3లో

పత్తి ఎంఎస్ పి కొనుగోళ్లను

# పకడ్బందీగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

రైతులకు మద్దతు ధర అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

129 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో ఉంచాలి

నోటిఫై చేసిన 8 జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

# అభివృద్ధి, పేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల
- అర్హులైన ప్రతి నిరుపేదకూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి
- విద్యా, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత
- నగరంలోని 48 వ డివిజన్‌లో 1.80 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

రాజకీయాలను

# దిగజారుస్తున్న బజారు భాష

సమస్యల మళ్లింపుకే ఆస్తుల ఆరోపణలు

ప్రజల పాత్ర లేని దిశగా ప్రజాస్వామ్యం

ఐక్య కార్యాచరణ తర్వాతే ఐక్యత

అధికారం ఉన్నప్పుడు భూములు పంచేందుకు జంకేందుకు...?




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాష్ట్రంలో అధికార, విపక్ష నేతలు వాడుతున్న బజారు భాష రాష్ట్ర రాజకీయాలను దిగజారుస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం తెలిపారు. గౌరవనీయ భాష ప్రయోగించకుండా నీచ పదజాలం రాజకీయాల్లో సరైంది కాదని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను - మిగతా3లో

## ప్రతి ఫిర్యాదు దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర తనకు పంచాయతీ నుంచి 17 లక్షల 3 వేల 450 రూపాయల బిల్లులు పెండింగ్ ఉన్నాయని వీటిని త్వరగా చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ పరిశీలించి అక్టోబర్ 10 నాటికి విచారణ నివేదిక సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సేవా సంఘం ప్రతినిధులు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నారని వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన బోడ యమున తాను బీటెక్ పూర్తి చేశానని,కుటుంబ పరిస్థితుల కారణంగా తనకు ఖమ్మం జిల్లాలో లేదా సమీప ప్రాంతాలలో ఏదైనా ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామ పంచాయతీకి చెందిన మామిడాల అనసూర్య తన కోడలు నుంచి జీవనభృతి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.జి. వెంకటస్వామి (కాక) జయంతి సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ నివాళులు జి. వెంకటస్వామి (కాక) జయంతి సందర్భంగా సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభానికి ముందు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి. వెంకటస్వామి (కాక) సేవలను, పేదలు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకున్నారు. మంత్రిగా, వివిధ కీలక పదవుల్లో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదల సంక్షేమానికి జి. వెంకటస్వామి విశేష కృషి చేశారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. కార్మికులు, పేదలు,అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం వారు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మహనీయుల ఆశయాలు, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా జిల్లా అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.



**నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రజా జ్యోతి :** అంగన్వాడీ కేంద్రాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో కవిత సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం లో సోమవారం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రసన్న వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారం ను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండా రంగయ్య. ఉప సర్పంచ్ రాసాల నవీన్, అంగన్వాడీ టీచర్స్ కల్పన, ఉమారాణి, విజయలక్ష్మి, ఉమ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని మంగాపురం లో సీమంతాలు. అక్షరాభ్యాసం కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణ్ కుమార్, సర్పంచ్ 'ధీరావత్ అశోక్ రాణి, సూపర్ వైజర్ పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, పేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ పరిధిలోని ఎఫ్ సిఐ బైపాస్ రోడ్డు దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ నుండి ఎంబి గార్డెన్స్ వరకు రూ. 180.00 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన నిరుపేదలకు కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్, తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి ప్రభుత్వ పథకాలు ఖచ్చితంగా అందాలని అన్నారు. ఇళ్ల కేటాయించేటప్పుడు గుడిసెలలో నివసించే నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డివిజన్‌లో ప్రజలకు అవసరమైన డ్రెయిన్లు,పార్కులు, రోడ్లు, మంచినీటి వసతి, విద్యుత్ లైన్ల వంటి మౌళిక వసతుల పనులను వెంటనే మంజూరు చేయించి వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.పేదరికం నుండి శాశ్వత విముక్తి పొందేందుకు చదువు ఒక్కటే మార్గమని మంత్రి అన్నారు. ఖమ్మంలో ముఖ్యమంత్రి సహకారంతో మోడల్ స్కూళ్లు,ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో పాటు కొత్తగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.1.25 లక్షలు వెచ్చించి ఉచితంగా ఇంగ్లీష్ మీడియం విద్య, వసతి,పుస్తకాలు, దుస్తులు అందిస్తోందని అన్నారు.నగరంలో కబ్జాలు,దౌర్జన్యాలు,పోలీస్ కేసుల ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ సుఖసంతోషాలు, ప్రశాంతతతో జీవించాలన్నదే తమ ఆకాంక్ష అని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే దసరా పండుగ సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి కానుకగా చిలకపచ్చ చీరల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధికి ప్రజలందరూ బాధ్యతాయుతంగా తమ వంతు కృషి చేయాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచందర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలను దిగజారుస్తున్న బజారు భాష

-మొదటిపేజీ తరువాయి

పక్కదారి పట్టించుకే భూ కబ్జాలు,ఆక్రమణల వ్యవహారాన్ని తెరపైకి తెస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో తమ్మినేనితో మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ సమన్వయ కర్తగా వ్యవహరించగా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని మాట్లాడుతూ నేతల భాష ఆక్షేపణీయమని ఈ భాష సరైంది కాదన్నారు. విమర్శించడానికి ఈ పద్ధతి తగదని ఆయన కాంగ్రెస్, బిఆర్ఎస్లకు సూచించారు.రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య భూ ఆక్రమణలు, అక్రమ సంపాదనలకు సంబంధించి పరస్పర విమర్శల పర్వం సాగుతుందని కేవలం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే పథకం ప్రకారం రెండు పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. పాపాలు చేయడంలో రెండు పార్టీలు సమానమేనని రేవంత్రెడ్డి కుటుంబ సభ్యుల భూ వ్యవహారాలకు సంబంధించి బిఆర్ఎస్ కేవలం ఆరోపణలకే పరిమితం అవుతుండగా అధికారం చేతిలో ఉన్న కాంగ్రెస్ కూడా కేవలం ఆరోపణలు మాత్రమే చేస్తుందని ఈ వ్యవహారం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. కాంగ్రెస్ భూ ఆక్రమణలపై బిఆర్ఎస్ కార్యాచరణ చేపట్టదని బిఆర్ఎస్ భూ ఆక్రమణలపై అధికార పార్టీ చర్యలకు పూనుకోదని ఈ విషయం ప్రజలకు కూడా తెలుసునన్నారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు భూములు పంచేందుకు జంకేందుకని తమ్మినేని ప్రశ్నించారు. హామీలు అమలు పరచలేని కాంగ్రెస్ వల్ల కార్యాచరణ లేని బిఆర్ఎస్ వల్ల ఈ రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారతదేశంలో ప్రజల పాత్ర క్రమేపి తగ్గిపోతుందన్నారు. ఒకప్పుడు రిగ్గింగులు, ఓట్ల కొనుగోలు, ఇప్పుడు గెలిచిన అభ్యర్థులను కొనుగోలు చేయడం ఏకంగా ఓటింగ్ మిషన్ల ద్వారా ఓట్లను సానుకూలంగా వేయించుకునే పద్ధతికి తెరలేపారన్నారు.ఎన్నికల ఫలితాలను ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా తీసుకు వచ్చే ప్రయత్నంలో బిజెపి 2024లోనే సఫలీకృతమైనట్లు అనేక సర్వేలు చెబుతున్నాయన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం పాలన సాగడం లేదని ప్రజల విమర్శకు కనీసం సమాధానం చెప్పే స్థితిలో కేంద్ర ప్రభుత్వం లేదన్నారు. ఎవరైనా విమర్శిస్తే దేశ ద్రోహులుగా ముద్రిస్తున్నారని తమ్మినేని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఎంపికే తప్పని పద్ధతి ప్రకారం జరగని ఎన్నికల కమిషన్ ఎంపికతో అధికారానికి ఎన్నికల కమిషనర్ దాసోహం అన్నారని ఆయన తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందేనని తమ్మినేని స్పష్టం చేశారు.దేశంలో ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు పెత్తనం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆ క్రమంలోనే దిమాగినక్సల్స్ పదాన్ని తెరపైకి తెచ్చారన్నారు. నక్సల్స్ పేరుతో అడవుల్లోని సాయుధులను హతమార్చినట్లు ఆలోచించగలిగి సమాజం కోసం పనిచేసే వారిని దిమాగి నక్సల్స్ పేరుతో హతమారుస్తారా అని తమ్మినేని ప్రశ్నించారు. బిజెపి గ్రాఫ్ పడిపోతుందని 2014లో సంక్షేమం, ఆర్థిక ప్రణాళికతో ముందుకు వచ్చిన బిజెపి 2024 నాటికి మతాన్ని ఎజెండాగా చేసిందని బిజెపి కేవలం టిడిపి, ఇతర మిత్ర పక్షాల మద్దతుతోనే అధికారంలోకి రాగలిగిందన్నారు. అమెరికాకు మోడీ దాసోహం అంటుండగా అమెరికాలో తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొందని అక్కడి ప్రజలు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారని తమ్మినేని తెలిపారు. భారతదేశంలో అవినీతి వ్యవస్థీకృతమవుతుందని ఆయన తెలిపారు.వ్యవస్థీకృతమైన అవినీతి పేద, సామాన్య ప్రజలకు తీవ్ర నష్టాన్ని, కష్టాలను తెచ్చిపెడుతుందన్నారు.జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పక్కదారి పట్టించేందుకే విపక్షంపై ఆరోపణలు చేసి రాద్ధాంతం చేస్తుందని చివరకు ఏమి తేల్చలేని స్థితికి దిగజారుతుందన్నారు. ఏ ఒక్క హామీని నెరవేర్చే స్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. బిఆర్ఎస్ కూడా ప్రకటనలకే పరిమితం అవుతుంది తప్ప కార్యాచరణ ప్రకటించడం లేదన్నారు.రాష్ట్రంలో మూడో ఫ్రంట్కు అవకాశం లేదని తమ్మినేని తెలిపారు. కమ్యూనిస్టుల సమీకరణ శక్తి తగ్గుతుందన్న ప్రశ్నకు తమ్మినేని సమాధానం ఇస్తూ సామాజిక, ఆర్థిక,రాజకీయ వ్యవహారాల్లో వచ్చిన మార్పులు కొంత కారణమని కానీ ప్రజల సమస్యలపై నిరంతర ఆందోళనలు చేస్తూనే ఉన్నామన్నారు. ఎన్నికల ఫలితాలపై తమ్మినేని మాట్లాడుతూ బలమైన ఎజెండాతో ఎన్నికల్లోకి వెళ్తున్న బూర్జువా పార్టీల ఆర్థిక, వ్యవహారాలు ఎన్నికల సంఘం వ్యవహార శైలితో ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోతున్నామన్నారు. కాంగ్రెస్తో 2024లో పొత్తు చెడిపోవడానికి పాలేరు కారణం కాదని తమ్మినేని స్పష్టం చేశారు. రెండు పార్టీల మధ్య సరైన అవగాహన లేదని కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా వ్యవహరించిందన్నారు.ప్రజలను కదిలించడం ద్వారా ప్రజా ఉద్యమ నిర్మాణానికి సిపిఎం ప్రాధాన్యతనిస్తుందన్నారు.వామపక్షాల ఐక్యత గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఐక్య కార్యాచరణ లేకుండా ఐక్యత సాధ్యం కాదని సిపిఐ, సిపిఎంల మధ్య పార్టీ కార్యక్రమంలోనే తేడా ఉందని దాని సరిచేసుకుంటేనే ఐక్యత సాధ్యమవుతుందన్నారు. విలీనానికి సిపిఎం వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార కాంక్షతో వ్యవహరిస్తుందని ఇండియా కూటమిలో ఉన్న పార్టీలను సైతం ఓడించేందుకు ప్రయత్నిస్తుందని అదే విషయం కేరళలో స్పష్టమైందన్నారు.

## అన్న ఎండ్ అప్రజావాణికి మండల స్థాయి అధికారుల డుమ్మా...!

సిబ్బందిని పంపించి చేతులు దులుపుకుంటున్న వైనం.

ఆర్ అండ్ బి అధికారుల పని తీరు ఫిర్యాదుల పరంపరం.



**నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రజా జ్యోతి:** ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండల స్థాయి ప్రజావాణిని పలు శాఖల అధికారులు అంతగా పట్టించుకోవటం లేదు. సోమవారం ' మండల పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ రాం(ప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కి మండల స్థా యి అధికారులు డుమ్మా కొట్టారు. కింది స్థాయి సిబ్బందిని గ్రీవెన్స్ కు పంపించి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. మండల వ్యవసాయాధికారి తప్ప... మిగతా శాఖల అధికారులు అంతా కూడ రాకుండా వారి సిబ్బందిని పంపించారు. మరి కొన్ని శాఖల .అధికారులు కనీసం వారు సిబ్బంది ని కూడ పంపించలేదు. మరి కొంత మంది సమయ పాలన పాటించకుండా ఏదో వచ్చామనే భావన కలిగేలానిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఆర్అండ్ అధికారుల తీరు పై ప్రతీ ప్రజావాణి లో తాము ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని... కనీసం సమాచారం అడిగేందుకు జేఈ అధికారి కూడ రావటం లేదని కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన పాగర్తి సుధాకర్ అధికారుల కు ఫిర్యాదు చేశారు. నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, తిరుమలాపురం పంచాయతీల రహదారి డివైడర్ మధ్యలో వేసిన లైట్లు వెలగటం లేదని పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని ఆరోపించారు. కనీసం లైట్ల ను పంచాయతీలకు అప్పగించిన నిర్వహాణయిందా బాధ్యత పంచాయతీలు వారు చూసుకుంటారని వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విషయం ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో హమీ ఇచ్చారు. వివిధ సమస్యల పై దరఖాస్తులు అందించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఇంటెలిజెన్స్ ఏఎస్ఐగా మొహమ్మద్ సలీంకు పదోన్నతి

## అభినందించిన రావినూతల గ్రామ పెద్దలు, నాయకులు



**బోనకల్, అక్టోబర్ 5(ప్రజా జ్యోతి):** మధిర ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన మహమ్మద్ సలీం ఇంటిలిజెంట్ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. పదోన్నతి అనంతరం మధిర ఇంటెలిజెన్స్ విభాగంలోనే ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, సమర్థతను కనబరిచినందుకు ఆయనకు ఈ పదోన్నతి లభించిందని సహచరులు పేర్కొన్నారు. మధిర ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ, సమాచార సేకరణలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సహచర సిబ్బంది, రావినూతల గ్రామ పెద్దలు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు ఇంటిలిజెన్స్ ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన మహమ్మద్ సలీంను అభినందించారు. నూతన బాధ్యతల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇంటిలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన మధిరలోనే తిరిగి బాధ్యతలు స్వీకరించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ కొరకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ

ఉప సంచాలకులు, కార్యదర్శి తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ జ్యోతి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థుల నుంచి ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల కొరకు ఉచిత భోజనం, రెసిడెన్షియల్ శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ సంక్షేమ శాఖ ఉప సంచాలకులు, ఎస్సీ స్టడీ సర్కిల్ కార్యదర్శి జి. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ స్టేట్ డైరెక్టర్ ఏ. నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఉచిత శిక్షణ ఖమ్మం ఎస్సీ స్టడీ సర్కిల్ కేంద్రంలో నిర్వహించబడుతుందని అన్నారు. ఈ శిక్షణా కాలపరిమితి ఈ నెల 12 నుండి డిసెంబర్ 20 వరకు (రెండు నెలలు) కొనసాగుతుందని ఉప సంచాలకులు అన్నారు. ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ పోస్ట్ లకి దరఖాస్తు చేసిన అక్నాలెడ్జ్‌మెంట్ జిరాక్స్ తోపాటు డిగ్రీ విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికేట్, అన్ని విద్యార్హతల సర్టిఫికేట్ల జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ లతో ఈ నెల 5 వ తేదీ నుంచి ఈ నెల 9 వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు రిపోర్ట్ చేయాలన్నారు. ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు 9866726277,9032077276 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో క్రమశిక్షణ,

మంచి అలవాట్లతో చిన్నారులకు విద్యాబోధన

ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి



**చింతకాని అక్టోబర్05(ప్రజా జ్యోతి )** అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలు బాధితులకు సేవలు అందిస్తూ చిన్నారులకు క్రమశిక్షణ, మంచి అలవాట్లు నేర్పిస్తూ ఆటపాటలతో విద్యా బోధన నిర్వహిస్తున్నామని చింతకాని సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. చింతకాని మండల పరిధిలోని నాగిలిగొండ 1,2 అంగన్వాడి కేంద్రాల పరిధిలో టీచర్లు అలివేలు మంగమ్మ, లేయమ్మా ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఏపూరి పద్మ సహాయ సహకారములతో అందించిన చీర సారె లతో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో సంధ్యారాణి మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అందరూ పాటించి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సర్పంచ్ ఏపూరి పద్మ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రశంసించారు. గర్భిణీలకు పుట్టినిల్లు, మెట్టినిల్లు వారు ఏ విధంగా సంస్కృతి సాంప్రదాయాల పాటిస్తూ సీమంతాలు నిర్వహిస్తారో అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఐసిడిఎస్ పర్యవేక్షణలో గర్భిణీలకు సాంప్రదాయ పద్ధతిలో చీర, సారె పూలు, పండ్లు చలిమిడి, పసుపు, కుంకుమ బొట్టు గాజులతో సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రొద్దుటూరు గ్రామ పల్లె దావకాన ప్రభుత్వ వైద్యురాలు మధు మై కు శ్రీమంతం చేయడం మధురానుభూతి కలిగిందన్నారు.

## డ్రైనేజీ గోతులతో లడక్ బజార్ విలవిల

నెలలుగా అస్తవ్యస్తంగా పనులు ప్రజలకు నిత్య నరకయాతన

దసరా ఉత్సవాలకు ఆటంకం

అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు



**మధిర, ప్రజాజ్యోతి** అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పేరిట లడక్ బజార్ లో తవ్వి వదిలేసిన అధికారులు,కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలల క్రితం తవ్విన గోతులు ఇప్పటికీ అలాగే ఉండటంతో ప్రజల సహనం నశిస్తోంది. ప్రధాన రహదారులు గోతులమయంగా మారి కాలినడకన నడవడమే ప్రమాదకరంగా తయారైంది.ఒక పని పూర్తి కాకముందే మరోసారి తవ్వకాలు చేపట్టడం, తవ్విన ప్రాంతాలను సక్రమంగా పూడ్చకపోవడం వల్ల లడక్ బజార్ మొత్తం అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.వర్షం పడితే గోతులు నీటితో నిండిపోవడంతో ప్రమాదం మరింత పెరుగుతోందని చెబుతున్నారు.దసరా నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో అమ్మవారి మండపాల ఏర్పాటుకు, భక్తుల రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రతి సంవత్సరం ఘనంగా జరిగే ఉత్సవాలను ఈసారి ఎలా నిర్వహించాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని నిర్వాహకులు, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పనులు ప్రారంభించే ముందు చూపిన హడావుడి, పూర్తి చేసే విషయంలో కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.ప్రజల ఇబ్బందులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్న సంబంధిత శాఖల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించాలని,తక్షణమే గోతులను పూడ్చి డస్ట్ వేసి రహదారులను పూర్వస్థితికి తీసుకురావాలని లడక్ బజార్ వాసులు డిమాండ్ చేస్తున్నారు.దసరా ఉత్సవాలకు ముందే సమస్యను పరిష్కరించకపోతే ప్రజల ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# పత్తి ఎంఎస్ పి కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** 2026-27 సీజన్‌లో పత్తి కనీస మద్దతు ధర కు కొనుగోళ్లను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో పత్తి కనీస మద్దతు ధర కొనుగోళ్ల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా పత్తి సాగు విస్తీర్ణం,అంచనా దిగుబడి, కొనుగోలు కేంద్రాలు, రైతుల నమోదు, నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం, వెయిమెంట్, చెల్లింపులు, భద్రత తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2026-27 సీజన్‌కు పత్తి కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి జూ)ను క్వింటాల్‌కు రూ. 8,667గా నిర్ణయించిందన్నారు. 2025-26 సీజన్‌లో క్వింటాల్‌కు రూ. 8,110 ఉండగా, ప్రస్తుతం రూ. 557 పెంచినట్లు తెలిపారు. మీడియం స్టేపుల్ పత్తికి క్వింటాల్‌కు రూ. 8,267, లాంగ్ స్టేపుల్ పత్తికి క్వింటాల్‌కు రూ. 8,667 మద్దతు ధరగా నిర్ణయించబడిందని తెలిపారు.2026-27 సీజన్‌లో ఖమ్మం జిల్లాలో 2,35,637 ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గత ఏడాది 2,25,613 ఎకరాల్లో పత్తి సాగు కాగా, ఈ ఏడాది 10,024 ఎకరాల మేర సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు.రైతుల వివరాలను కపాస్ కిసాన్ యాప్‌కు అనుసంధానం చేయాలి:లి పత్తి కొనుగోళ్లలో వ్యవసాయ శాఖ కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. నిజమైన పత్తి రైతులను గుర్తించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. కౌలు రైతులను తాత్కాలికంగా డేటాబేస్‌లో నమోదు చేసే విధానాన్ని అమలు చేయాలని తెలిపారు.పత్తి సాగు చేస్తున్న రైతుల వివరాలను ఎన్ఐసి ద్వారా కపాస్ కిసాన్ యాప్‌కు బదిలీ చేసే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అగ్రి స్టాక్‌ను కపాస్ కిసాన్ యాప్‌తో అనుసంధానం చేసి రైతుల వివరాలు, సేవల పంపిణీని మరింత సులభతరం చేసేందుకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు, సిసిఐ సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అంతర్ జిల్లా మ్యాపింగ్‌ను ముందుగానే పూర్తి చేయాలి.పత్తి కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అంతర్ జిల్లా మ్యాపింగ్ ప్రతిపాదనలను ముందుగానే ఖరారు చేసి సిసిఐ పరిశీలనకు పంపాలని కలెక్టర్ సూచించారు. కొనుగోళ్లు ప్రారంభమయ్యే నాటికి అవసరమైన అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని ఆదేశించారు.రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాక ముందే తేమ శాతాన్ని పరిశీలించుకునేలా జిల్లాలోని 129 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ శాఖను కలెక్టర్ ఆదేశించారు. తేమ శాతం అధికంగా ఉండటం వల్ల పత్తి తిరస్కరణకు గురికాకుండా రైతులకు ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు.టోల్‌ఫ్రీ, వాట్సాప్ నంబర్లపై విస్తృత ప్రచారం,పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు 1800 599 5779 టోల్‌ఫ్రీ నంబర్, 88972 81111 వాట్సాప్ నంబర్‌ను కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి రైతుల సమస్యలను ప్రతిరోజూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం ద్వారా పత్తి కొనుగోళ్లకు సంబంధించిన ఎఫ్ఏక్యూ ప్రమాణాలు, స్లాట్ బుకింగ్ విధానం, టోల్‌ఫ్రీ నంబర్, కొనుగోలు కేంద్రాల వివరాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బ్రోచర్లు, వాల్ పోస్టర్లు, కర పత్రాలు, బ్యానర్లు, టీవీ చానళ్లతో పాటు బల్క్ మెసేజ్‌ల ద్వారా కూడా రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.కొనుగోలు స్లాట్ల వివరాలను ముందుగానే తెలియజేయాలి.సిసిఐ అధికారులు పత్తి కొనుగోలు స్లాట్ల ప్రారంభ వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులకు ముందుగానే అందించాలని కలెక్టర్ సూచించారు. తద్వారా రైతులకు ముందస్తుగా సమాచారం అందించి కొనుగోలు ప్రక్రియను క్రమబద్ధీకరించాలని తెలిపారు.కొనుగోళ్లు ప్రారంభమైన వెంటనే అన్ని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులను కార్యకలాపాల్లోకి తీసుకురావాలని సూచించారు.రైతులు సమీపంలోని జిన్నింగ్ మిల్లుకు పత్తిని తరలించుకునే అవకాశం కల్పించడం ద్వారా రవాణా ఖర్చు తగ్గుతుందని తెలిపారు. అన్ని మిల్లులను ఒకేసారి ప్రారంభించడం ద్వారా కొన్ని మిల్లుల్లో మాత్రమే ముడి పత్తి నిల్వలు పేరుకుపోకుండా నివారించవచ్చని పేర్కొన్నారు.8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై,2026-27 సీజన్‌లో ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్ల కోసం 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం,మద్దులపల్లి,మధిర, వైరా ప్రాంతాల్లోని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.అగ్నిమాపక భద్రతా పరికరాల తనిఖీలు పూర్తి చేయాలి.కొనుగోలు కేంద్రాలుగా ప్రతిపాదించిన జిన్నింగ్ మిల్లుల్లో అగ్నిమాపక భద్రతా పరికరాల తనిఖీలను అత్యవసరంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అగ్నిమాపక అధికారి అన్ని ప్రతిపాదిత జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి,అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిన్నింగ్ మిల్లుల్లోని అన్ని వేయింగ్ బ్రిడ్జిలను కొనుగోళ్లు ప్రారంభానికి ముందే తనిఖీ చేసి,క్యాలిబ్రేషన్‌ను నిర్ధారించాలని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు సీజన్ మొత్తం వేయింగ్ బ్రిడ్జిలను తరచుగా తనిఖీ చేస్తూ ఖచ్చితమైన తూకం జరిగేలా చూడాలని సూచించారు. మాయిశ్చర్ మీటర్ రీడింగులు, ఎఫ్ఏక్యూ ప్రమాణాల రీడింగులు, వెయిమెంట్ డేటాను సిస్టమ్ సాఫ్ట్‌వేర్‌తో డిజిటల్‌గా అనుసంధానం చేసే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిన్నింగ్ మిల్లులు,మార్కెట్ యార్డుల్లో అవసరమైన సమయంలో పోలీసు భద్రత కల్పించాలని కలెక్టర్ సూచించారు. పత్తి బేళ్ల రవాణాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసు, రవాణా శాఖలు సమన్వయంతో పనిచేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అన్ని పత్తి కొనుగోలు కేంద్రాలు,నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుల్లో నిర్దేశిత ప్రమాణాల ప్రకారం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.కనీస మద్దతు ధర ప్రయోజనం పొందేందుకు ఆధార్ ధృవీకరణ తప్పనిసరి కనీస మద్దతు ధర ప్రయోజనాలను పొందేందుకు రైతులు ఆధార్ ఆధారిత ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పత్తి కొనుగోలు,చెల్లింపుల ప్రక్రియను ఆధార్ ధృవీకరించిన బ్యాంకు ఖాతాలతో అనుసంధానం చేయనున్నందు న రైతులు తమ ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సంతోష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, సిసిఐ, అగ్నిమాపక, లీగల్ మెట్రాలజీ, పోలీస్, రవాణా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోయిన ఇసుక మాఫియా..

-మొదటిపేజీ తరువాయి

గతంలో ట్రాక్టర్లతో తోలుతుంటే అధికారులు పట్టుకుంటున్నారని రూటు మార్చారు. ఇప్పుడు టాటా ఏసీ లతో నింపుకొని అదే ఆంధ్ర అక్రమ ఇసుక పట్టాలు కప్పుకొని తెలంగాణలోకి ప్రవేశిస్తున్నాయి. ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ పెట్టిన ఫలితం లేకుండా పోయింది. మళ్లీ యధావిధిగా గతంలో లాగానే ఆంధ్ర అక్ర మ ఇసుక రవాణా మళ్లీ జోరు అందుకుంది. గతంలో ట్రాక్టర్లతో రాత్రిపూట ఈ తంతు జరిగేది. కానీ ఇప్పుడు టాటా ఏసీ లతో రాత్రి పగలు తేడా లేకుండా ఈ అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుంది. అధికారులు ఎవరూ పట్టించుకోరులే అన్నట్లుగా ఈ అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుంది. ఆంధ్రా నుండి టాటా ఏసీలలో నింపుకొని అడ్డదారిన డబ్బా కుపల్లి నుండి చిరునోమల ఊర్లోకి వచ్చే అడ్డదారిన వస్తున్నట్లు సమాచారం.? అదేవిధంగా రాత్రిపూట చొప్పకట్లపాలెం పెంటల వారి గూడెం సరిహద్దు ప్రాంతంలో ఆంధ్ర చెక్పోస్ట్ ఉండగా అటువైపు నుండి కూడా టాటా ఏసీ లతో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలుస్తుంది.? రోజుకు రాత్రిపూట ఐదు నుండి ఆరు టాటా ఏసీ లతో ఆంధ్ర అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.? ఒక టాటా ఏసీ 6000 నుండి 7000 రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది.? రాత్రి పగలు తేడా లేకుండా ఈ అక్రమ ఇసుక రవాణా కొనసాగుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అధికారులు మమ్మల్ని ఏమి చేయరులే అన్నట్లుగా వారి దందా కొనసాగుతుంది. ఎవరికి అనుమానం రాకుండా టాటా ఏసీల్లో ఈ దందా కొనసాగిస్తున్నారని మండలంలో జోరుగా చర్చలు నడుస్తున్నాయి. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో పట్టపగలే బహిరంగంగా టాటా ఏసీల్లో ఇసుక రవాణా కొనసాగుతుంది. ఏటువంటి అనుమతులు లేకుండా తెలంగాణలోకి ప్రవేశిస్తున్న ఈ ఆంధ్ర అక్రమ ఇసుక రవాణాతో ప్రభుత్వ ఖజానాకు భారీ గండిపడుతున్నట్లు తెలుస్తుంది. ఇకనైనా అధికారులు దృష్టి పెట్టి టాటా ఏసీ లతో తోలుతున్న ఆంధ్ర అక్రమ ఇసుక ర వాణా కు అడ్డుకట్ట వేస్తారా లేదా వేచి చూద్దాం.?

# నారాయణ పాఠశాల విద్యార్థి ఈ. వరుణ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికల్లో నారాయణ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఈ. వరుణ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు . జిల్లా స్థాయి ఎంపికల్లో తన క్రీడా ప్రతిభను చాటుకున్న వరుణ్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది . అదేవిధంగా ఖమ్మం అర్బన్ (సౌత్) అథ్లెటిక్స్ పోటీలలో వంద మీటర్ల పరుగు పందెంలో పి .శశాంక్ మొదటి బహుమతి గెలుచుకోవడం జరిగింది . వీరిని ఖమ్మం నారాయణ విద్య సంస్థల ఏ.జీ.ఎం ఎస్.రాంకీ , ఆర్. ఐ క్రాంతి కుమార్ , హై స్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ అభినందించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమని తెలిపారు .రాష్ట్ర స్థాయిలో కూడా వరుణ్ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో పీఈటీలు చందు , పావని మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .

# నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ కిరాణా కొట్లలా మారుతున్న మెడికల్ షాపులు

## ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న యాజమాన్యాలపై తక్షణ చర్యలకు డిమాండ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మానవ జీవితంలో అత్యంత కీలకమైనది ఆరోగ్యం. అనారోగ్యానికి గురైనప్పుడు ప్రాణాలు కాపాడాల్సిన ఔషధాలు లభించే మెడికల్ షాపులు నేడు లాభార్జనే ధ్యేయంగా మారి నిబంధనలను నడిరోడ్డుపై తగలబెడుతున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, డ్రగ్ కంట్రోల్ నిబంధనలను బూ నీసెస్సరీ గా మారుస్తున్న కొందరు మెడికల్ షాపు యాజమాన్యాల తీరుపై సర్వత్రా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**ఒకరి పేరుతో లైసెన్స్.. మరొకరి నిర్వహణ (బినామీ షాపులు):**

మెడికల్ షాపు నిర్వహణకు ఫార్మసీ కౌన్సిల్ అనుమతి పొందిన అర్హత కలిగిన ఫార్మాసిస్ట్ తప్పనిసరి.?కానీ క్షేత్రస్థాయిలో పేరు ఒకరిది,నిర్వహణ మరొకరిది" అన్న చందంగా మెడికల్ షాపుల దందా సాగుతోంది.?డిగ్రీ అర్హత ఉన్న ఫార్మాసిస్టులకు నెలకు కొంత రెంట్ లేదా కమిషన్ ఇచ్చి, వారి పేరు మీద లైసెన్సులు పొందుతున్నారు.?షాపులో అసలు ఫార్మాసిస్ట్ ఉండడం లేదు,వ్యాపారం మొత్తం ఎటువంటి పరిజ్ఞానం లేని వ్యక్తుల చేతుల్లో నడుస్తోంది.?ఏ మందు ఏ వ్యాధికి వాడాలో, ఏ డోసేజ్ ఇవ్వాలో తెలియని వ్యక్తులు కౌంటర్లలో కూర్చుని విచ్చలవిడిగా మందులు విక్రయిస్తున్నారు.

**కిరాణా కొట్లలా మెడికల్ షాపులు:**

మెడికల్ షాపు అంటే నిబంధనలకు లోబడి, శుభ్రత, ఉష్ణోగ్రత సమతుల్యత పాటించే ఒక వైద్య కేంద్రంలా ఉండాలి.?కానీ నేడు చాలా మెడికల్ షాపులు కేవలం ఒక సాధారణ కిరాణా షాపులా మారిపోయాయి.?బియ్యం, పప్పులు అరిచే కొట్టులాగా,మెడికల్ షాపుల్లో కూడా ప్రిస్క్రిప్షన్ లేకుండా ఏది పడితే అది అమ్మేస్తున్నారు.?కనీస ప్రాథమిక పరిజ్ఞానం లేని అనుభవరాహిత్య సిబ్బందితో వ్యాపారం సాగిస్తున్నారు.

**కూలింగ్ వ్యవస్థ కరువు -- నాణ్యత కోల్పోతున్న ఔషధాలు:**

ఔషధాల చట్టం ప్రకారం మెడికల్ షాపుల్లో నిర్ణీత ఉష్ణోగ్రతను తప్పనిసరిగా నిర్వహించాలి.ఇన్సులిన్,ఇంజెక్షన్లు,వ్యాక్సిన్లు, సిరప్‌లు, కొన్ని రకాల యాంటీబయోటిక్స్ 2 నుండి 8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద ఫ్రిజ్‌లలో ఉంచాలి.?అలాగే షాపు వాతావరణం చల్లగా ఉండటానికి అవసరమైన ఏసీలు,కూలర్లు ఏర్పాటు చేయాలి.?కానీ మెజారిటీ మెడికల్ షాపుల్లో ఏసీలు బంద్ చేసి ఉంచుతున్నారు, లేదా అసలు ఏసీలే అమర్చలేదు.?విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవడానికి ఫ్రిజ్‌లను రాత్రి వేళల్లో ఆపివేయడం, పగలు కూడా సరిగా వాడకపోవడం వంటి దారుణాలకు ఒడిగడుతున్నారు.వేడి వాతావరణంలో మందులు ఉంచడం వల్ల వాటిలోని రసాయన గుణాలు మారిపోయి, అవి వికటించే ప్రమాదం ఉందని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు.ప్రాణాలు కాపాడాల్సిన మందులే సరైన నిల్వ వసతులు లేక ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి.

**షెడ్యూల్డ్ డ్రగ్స్ విచ్చలవిడి విక్రయం:**



డాక్టర్ రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్ ఉంటేనే ఇవ్వాల్సిన 'షెడ్యూల్ హెచ్, 'షెడ్యూల్ ఎ1', మత్తు నిచ్చే మందులను సైతం కిరాణా సరుకుల్లా అమ్ముతున్నారు.యువత,విద్యార్థులు ఈ మత్తు మందులకు బానిసలవుతున్నా యాజమాన్యాలు కనీసం పట్టించుకోవడం లేదు.?బిల్లులు ఇవ్వకుండా, రికార్డుల్లో నమోదు చేయకుండా అక్రమంగా మందులు విక్రయిస్తూ పన్నులు ఎగవేస్తున్నారు.

**అధికారుల ఉదాసీనత -- మామూళ్ల మత్తు**

డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సి ఉండగా,క్షేత్రస్థాయిలో తనిఖీలు నామమాత్రంగా మారాయి.?కొందరు అధికారుల లాలూచీ,మామూళ్ల మత్తు వల్లనే ఈ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.?ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు లేదా ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి చేసి, ఆ తర్వాత మౌనం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**తక్షణ తనిఖీలు: జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ షాపులపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, వైద్యాధికారులు వెంటనే ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి.**

లైసెన్సుల రద్దు: అర్హత ఉన్న ఫార్మాసిస్ట్ లేకుండా, బినామీ పేర్లతో నడుస్తున్న మెడికల్ షాపుల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలి.

ఏసీ, ఫ్రిజ్ సౌకర్యాల తనిఖీ: ఔషధాలు నిల్వ చేసే ప్రదేశాలలో ఏసీలు, ఫ్రిజ్‌లు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో ఉష్ణోగ్రత రికార్డుల ద్వారా తనిఖీ చేయాలి. కఠిన చర్యలు: నిబంధనలు ఉల్లంఘించే షాపు యాజమాన్యాలపై మరియు పేరు మాత్రమే ఇచ్చి షాపుల్లో ఉండని ఫార్మాసిస్టులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.?సిసి కెమెరాలు -- హాజరు పట్టిక: ప్రతి మెడికల్ షాపులో ఫార్మాసిస్ట్ ఉనికిని నిర్ధారించడానికి బయోమెట్రిక్ హాజరు లేదా సిసి కెమెరాల నిఘా ఏర్పాటు చేయాలి.?ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెడికల్ షాపుల యాజమాన్యాలపై, అధికారుల నిర్లక్ష్యంపై ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించాలి. తక్షణమే చర్యలు తీసుకోకపోతే ప్రజా సంఘాలు, వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నా

## వ్యవసాయానికి తగినంత విద్యుత్

### ఇనుగుర్తు శ్రీనివాసాచారి సూపరింటెండింగ్ ఇంజనీర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఎలినినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ, రైతు సోదరులు విద్యుత్ మోటార్లపై ఆధారపడి పంటలు వేశా రు. ఈ సీజన్లో గత కాల ములో ఎన్నడూ లేనటు వంటి వ్యవసాయ విద్యుత్తు డిమాండ్ నమోదు చేసు కున్నది. అయినప్పటికీ, వ్యవసాయానికి ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ, నిరంతర కృషితో అత్యంత వ్యయ ప్రయాసలతో తగిన విద్యుత్తు అందజేయడం జరుగుతున్నది.రైతుల మోటార్లు అన్ని ఒకేసారి నడవడం వల్ల సంబంధిత ట్రాన్స్ఫార్మర్లపై ఒత్తిడి అధికమై అక్కడక్కడ ఫెయిల్ అవుతున్నాయి.వాటిని ,విద్యుత్ శాఖ వెనువెంటనే ఒకటి లేదా రెండు రోజులలో మరొక కొత్త ట్రాన్స్ఫార్మర్ తో విద్యుత్ అందించడం జరుగుతుంది.జిల్లాలో 34,455 ట్రాన్స్ఫార్మర్లు ఉండగా ప్రతిరోజు సరాసరి 10 చొప్పున కాలిపోతున్నాయి.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎనిమిది రిపేర్ సెంటర్ సెంటర్లలో అదనపు ట్రాన్స్ఫార్మర్లను ముందే రిపేర్ చేసి సిద్ధంగా ఉంచడం జరుగుతుంది. నేడు 311 ట్రాన్స్ఫార్మర్లు, అంటే ఒక నెలకు సరిపడా ముందే రిపేర్ చేసిన, కొత్త ట్రాన్స్ఫార్మర్లు సంబంధిత విద్యుత్ సబ్ డివిజన్ ఆఫీస్ లేదా డివిజన్ ఆఫీస్ వద్ద సిద్ధంగా ఉన్నాయి.కాబట్టి, ఫెయిల్ అయిన ట్రాన్స్ఫార్మర్లు వెంటనే మార్చుటకు అవకాశం కలుగుతుంది. ఏదైనా ట్రాన్స్ఫార్మర్లై సామర్థ్యానికి మించి మోటార్లు ఉన్నట్లయితే సంబంధిత ట్రాన్స్ఫార్మర్లను సరిపడా సామర్థ్యం గల పెద్ద ట్రాన్స్ఫార్మర్ తో మార్చడం జరుగుతుంది ఫెయిల్ అయిన ట్రాన్స్ఫార్మర్ మరియు కొత్త ట్రాన్స్ఫార్మర్ రవాణా ఉచితంగా,స్వయంగా విద్యుత్ శాఖ తమ సొంత లేదా అద్దె వాహనాలలో తరలించడం జరుగుతుంది. రైతులకు విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ కృషి చేస్తుంది.ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత స్థానిక సిబ్బంది లేదావి ఈ లేదా ఏ డీ ఈ కి తెలియజేయవచ్చు లేదా నేరుగా 24/7 సెంట్రలైజ్ కంట్రోల్ రూమ్ 1912 లేదా 1800 425 0028 టోల్ ఫ్రీ కాల్ చేయవచ్చు. లేదా ఖమ్మం జిల్లాలో ఉన్న కంట్రోల్ రూమ్ 87124 83490 కాల్ చేయవచ్చు అన్నారు.

## ప్రతి ఇంటికో మొక్క.. ప్రతి మనిషికి స్వచ్ఛమైన గాలి.....

### ఇంటి ఆవరణంలో మొక్కల పంపిణీతో పచ్చదనం పెంపొందించేందుకు కృషి...

### 8వ డివిజన్ కౌన్సిలర్ సంఘాని సుశీలమ్మ...

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 8వ డివిజన్ కోటనారాయణపురం ఇందిరమ్మ కాలనీ ఫేజ్--1లో సోమవారం ఇంటి ఆవరణ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 8వ డివిజన్ కౌన్సిలర్ సంగాని సుశీలమ్మ సమన్వయంతో వార్డు అధికారులు, రిసోర్స్ పర్సన్స్ , పారిశుద్ధ్య సిబ్బంది సహకారంతో స్థానిక ప్రజలకు ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తనయుడు సంగాని వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.
మొక్కలను అందుకున్న ప్రజలు వాటిని తమ ఇళ్ల ఆవరణలో నాటి, క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షించాలని తెలిపారు. డివిజన్‌లో పచ్చదనం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కౌన్సిలర్ సంగాని సుశీలమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు అధికారులు, గ్రాం, పారిశుద్ధ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# 17 నెలలుగా పూర్తి కాని ఇంకుడు గుంత!

## అంగన్వాడీ చిన్నారుల భద్రతపై ఆందోళన.. నీటి నిల్వలతో దోమల బెడద

## నిర్మాణ పనులపై పర్యవేక్షణ కరువు.. అధికారులు స్పందించాలంటున్న స్థానికులు







**తిరుమలాయపాలెం, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి:** చిన్నారుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లోనే పారిశుధ్య సమస్యలు నెలకొనడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జూపెడ ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రం-2 వద్ద చేపట్టిన ఇంకుడు గుంత నిర్మాణం సుమారు 17 నెలలుగా పూర్తికాకపోవడం సమస్యకు కారణమవుతోందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సంబంధిత పనులు ప్రారంభమైనప్పటికీ, ఇంకుడు గుంత తవ్విన దశలోనే పనులు నిలిచిపోయినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. నెలలు గడుస్తున్నా నిర్మాణాన్ని పూర్తి చేయకపోవడంతో వర్షాలు, ఇతర మార్గాల ద్వారా వచ్చే నీరు పరిసరాల్లో నిలిచే పరిస్థితి ఏర్పడుతోందని వారు చెబుతున్నారు. అంగన్వాడీ కేంద్రం ప్రస్తుతం మహిళా కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతోంది. కేంద్రానికి సమీపంలో ఉన్న నీటి ట్యాంకు నుంచి నీరు రావడంతో పరిసరాల్లో నీరు నిలిచిపోతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. నీరు ఎక్కువకాలం నిల్వ ఉంటే దోమలు, ఈగలు వృద్ధి చెందే అవకాశం ఉండటంతో చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం పడవచ్చని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు రోజూ ఈ పరిసరాల్లోనే ఉండే పరిస్థితి ఉండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. నిల్వ నీటిని తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, దోమల వృద్ధికి అవకాశం లేకుండా చర్యలు చేపట్టడం అత్యవసరమని స్థానికులు



పేర్కొంటున్నారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించే ఉద్దేశంతో చేపట్టే ఇంకుడు గుంతల నిర్మాణం సక్రమంగా పూర్తయితే నీటి నిల్వ సమస్యను కొంతవరకు నియంత్రించవచ్చు. అయితే పనులు మధ్యలోనే నిలిచిపోతే ఆశించిన ప్రయోజనం నెరవేరకపోగా, నిర్మాణ ప్రదేశం చుట్టూ నీటి నిల్వలు ఏర్పడే అవకాశం ఉంటుందని స్థానికులు అంటున్నారు. అంగన్వాడీ కేంద్రాల వంటి చిన్నారులు ఉండే ప్రదేశాల్లో ఇలాంటి నిర్మాణ పనులను ప్రారంభించి నెలల తరబడి అసంపూర్తిగా వదిలేయకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు.

ఇంకుడు గుంత నిర్మాణం పూర్తికాకపోవడం, పరిసరాల్లో నీటి నిల్వలు ఏర్పడటం వంటి విషయాలను గ్రామస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. గ్రామ కార్యదర్శి, సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని వారు పేర్కొంటున్నారు. అయితే సంబంధిత అధికారులు స్వయంగా స్థలాన్ని పరిశీలించి వాస్తవ పరిస్థితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు వినియోగించే అంగన్వాడీ కేంద్రం వద్ద పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు అంటున్నారు.

### పిల్లల విషయంలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం, విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం కూడా కీలకమే. ఈ నేపథ్యంలో జూపెడ అంగన్వాడీ కేంద్రం-2 పరిసరాల్లో నెలకొన్న సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇంకుడు గుంత నిర్మాణాన్ని పరిశీలించి మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన అంశంలో సమస్యను వాయిదా వేయకుండా అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

---

## క్రమశిక్షణే చిన్నారుల తొలి పాఠం

### అంగన్వాడీల్లో ఆటపాటలతో విద్యాబోధన..

**ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పార్వతి.**

**నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రజా జ్యోతి:** చిన్నారులకు చదువుతోపాటు క్రమశిక్షణ, పరిశుభ్రత, మంచి అలవాట్లను చిన్ననాటి నుంచే నేర్పించడమే అంగన్వాడీ కేంద్రాల ప్రధాన లక్ష్యమని సూపర్వైజర్ పార్వతి అన్నారు. ఆటపాటలతో విద్యాబోధన చేస్తూ.. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. నేలకొండపల్లి మండలం లోని మంగాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో వన్ టు త్రీ కేంద్రాలు లో సోమవారం 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు భూక్య పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ధీరావత్ అశోకారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా





సర్పంచ్ మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, వ్యాధుల నివారణకు పరిశుభ్రతే కీలకమని సూచించారు.

### సంప్రదాయబద్ధంగా సీమంతాలు

పోషణ మాసం సందర్భంగా గర్భిణీలకు సంప్రదాయ పద్ధతిలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. చీర, సారె, పూలు, పండ్లు, చలిమిడి, పసుపు, కుంకుమ, గాజులతో వారిని సత్కరించారు. పుట్టినిల్లు, మెట్టినిల్లులో నిర్వహించే సంప్రదాయాలను అంగన్వాడీ కేంద్రాల్లోనూ కొనసాగించడం ఆనందంగా ఉందని సర్పంచ్ అశోకా రాణి అన్నారు. మహిళలు, శిశువుల అభివృద్ధి, సంక్షేమం కోసం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను ఆమె అభినందించారు. డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ మాధవి దవాఖాన వైద్యురాలు మధుమైకు సీమంతం నిర్వహించడం మధురానుభూతిని కలిగించిందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, జడ్పీఎస్ఎస్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, జి పి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గోబ్రియా నాయక్, మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు రాధా కృష్ణమూర్తి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇంటిలిజెన్స్ ఏఎస్ఐగా పదోన్నతి పొందిన సలీం కు అభినందనలు

అభినందించిన రావినూతల మాజీ సర్పంచ్ ఎస్.కె. వజీర్



**బోనకల్, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):** మధిర ఇంటిలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన మొహమ్మద్ సలీంకు ఇంటిలిజెన్స్ ఏఎస్ఐగా పదోన్నతి పొందిన సందుకు రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్ సోమవారం ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎస్.కె. వజీర్తో పాటు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, స్నేహితులు సలీంను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు పొందిన సలీంకు పదోన్నతి రావడం ఆనందదాయకమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో యువత ముందుండాలి...

తమ ప్రాంత అభివృద్ధికి చొరవ చూపాలి..

యువ నాయకులతో తుంబూరి దయాకర్రెడ్డి..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యల పరిష్కారంలో యువత ముందుండాలని, తమ ప్రాంత అభివృద్ధికి చొరవ చూపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్రెడ్డి సూచించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ నాయకులు మిర్యాల నరుణ్తేజ్, రెబ్బగొండ్ల గోపీ యాదవ్ సోమవారం తుంబూరి దయాకర్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని దయాకర్రెడ్డి అభినందించారు. యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
యువత ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు తమ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.
వరంగల్ క్రాస్రోడ్డులో అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు, అర్హులైన పేదలకు గోపీ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# గురుకులంలో ఎలకల కలకలం...!

10 మంది విద్యార్థుల కు కాటు.. ఆసుపత్రిలో వైద్య పరీక్షలు.

పిడిఎస్ యు ఆధ్వర్యంలో ధర్నా.



**నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రజా జ్యోతి:** గురుకులంలో విద్యార్థినులకు భద్రత కరువైంది...10 మంది విద్యార్థినులను ఎలుకలు కరిచిన ఘటన కలకలం రేపింది.
ఉపాధ్యాయులు స్పందించి వెంటనే ప్రభుత్వ హస్పిటల్ లో వైద్య పరీక్షలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న పీడీఎసు నాయకులు గురుకుల పాఠశాలలో ధర్నా నిర్వహించారు. నేలకొండపల్లి మండలం . లోని సింగారెడ్డిపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో ఎలకల కలకలం రేపాయి. పదో తరగతి చదువుతున్న 10 మంది విద్యార్థినులను శనివారం రాత్రి నిద్రిస్తున్న విద్యార్థినులను ఎలకలు కరిచినట్లు విద్యార్థులు పేర్కొంటున్నారు. పదో తరగతి చదువుతున్న లిఖిత, లాస్య, శర్మిళ, రజిని, గీతిక, సానియా, సాయిపూర్విత, పుణ్యవతి, జ్యోషిక, వెన్నల అనే విద్యార్థినులను కరిచాయి. వీరికి ఆదివారం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వైద్యం ను అందించారు. గురుకుల సంస్థ డిప్యూటీ సెక్రటరీ అరుణకుమారి, జోనల్ ఆఫీసర్ అపూర్వ లు పాఠశాల ను సందర్శించారు. ఘటన పై ప్రిన్సిపాల్ విజయకుమారి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో పారిశుద్ధ్యం లోపం కారణంగా ఎలుకలు సంచరిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ హస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ అర్జున్ గౌతమ్ ప్రత్యేక వైద్య శిబిరం ను నిర్వహించారు. అయితే ఎలకలు కరిచిన విషయం ను విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవటంతో నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పీడీయసు నాయకులు గురుకుల పాఠశాలలో ధర్నా నిర్వహించారు. విద్యార్థినులను పరామర్శించి...ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ తో వాదన కు దిగారు. విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని, గురుకుల ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గురుకుల జిల్లా అధికారులు పర్యవేక్షణ లేకపోవటం వలనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవటం పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్. యాక్టింగ్ కార్యదర్శి తిమ్మిడి రఘు, మురళీకృష్ణ, సుశాంత్, త్రినాధ్. భాను, ప్రవీణ్బాలు తదితరులు పాల్గొన్నారు.

# తెట్టెలపాడులో బీఆర్ఎస్ నుంచి చేరికలేవు!



కాంగ్రెస్ ప్రచారాన్ని ఖండించిన బీఆర్ఎస్ నాయకులు

కార్యకర్తలు అపోహలకు గురికావద్దు.. పార్టీ పటిష్ఠంగా ఉంది

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి:** తెట్టెలపాడు గ్రామంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగినట్లు వెలువడిన వార్తలను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. కాంగ్రెస్లో చేరిన వారిని తమ పార్టీ కార్యకర్తలుగా పేర్కొనడం సరికాదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లగిరి ధనుంజయ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎవరూ కాంగ్రెస్లో చేరలేదని, ఈ విషయంపై పార్టీ కార్యకర్తలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆయన కోరారు. ఇటీవల తెట్టెలపాడులో 25 కుటుంబాలు బీఆర్ఎస్, ఇతర పార్టీలను వీడి కాంగ్రెస్లో చేరినట్లు ప్రచారం జరగడంతో గ్రామ రాజకీయాల్లో చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో స్పందించిన బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీ నుంచి ఎలాంటి చేరికలు జరగలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రచారంతో కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గ్రామంలో పార్టీకి మద్దతు కొనసాగుతోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఐకమత్యంతో ఉండాలని, పార్టీ బలోపేతానిక సమష్టిగా కృషి చేయాలని ధనుంజయ్ పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో జరిగే రాజకీయ పరిణామాలపై వాస్తవాలను తెలుసుకున్న తర్వాతే స్పందించాలని సూచించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో పార్టీ పటిష్ఠతకు కార్యకర్తలే ప్రధాన బలమని పేర్కొన్నారు. రాజకీయంగా ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నా కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, ప్రజలతో మమేకమవుతూ పార్టీ కార్యక్రమాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లగిరి ధనుంజయ్, గ్రామ సర్పంచ్ ఏపూరి సత్యమయ్య, చిర్రా కృష్ణయ్య, బిల్లగిరి బాబు, తోరికొండ వెంకటనారాయణ, దొంతగాని వెంకన్న, రెడ్డిమల్ల నరేందర్ స్వామి, కానుండ వీరన్న, పుసులూరి నాగమణి, ఈర్ల ఉమ, తోరికొండ శేషయ్య, వైకుంఠం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జంగాల రాజేశ్వర్‌రావు ఫౌండేషన్

**ఉచిత ఎముకల వైద్య శిబిరం**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించిన ఉచిత ఎముకల వైద్య శిబిరం ప్రజల నుండి విశేష స్పందన పొంది ప్రశంసనీయంగా ముగిసింది. ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరం సాయంత్రం 4:00 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగింది.?ఈ ఉచిత వైద్య శిబిరంలో మొత్తం 83 మంది ఎముకల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న బాధితులకు వైద్యులు ఉచితంగా ల్యాబ్ పరీక్షలు నిర్వహించి, సలహాలు, సూచనలు అందించారు.నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల ఎముకల సాంద్రత స్కాన్లు 49,?ఉచిత ఎక్స్-రే పరీక్షలు 34,?యూరిక్ యాసిడ్ పరీక్షలు 49?,ఈఎస్ఆర్ రక్త పరీక్షల 08 ?ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ జంగాల మాట్లాడుతూ 2017 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున స్థాపించబడిన మా ఫౌండేషన్ ద్వారా నిరంతరం కాలేయ రక్షణ, ప్రజారోగ్యంపై చైతన్యం తెచ్చేందుకు శ్రమిస్తున్నాం.ముఖ్యంగా హెపటైటిస్-బి పట్ల ముందస్తు అవగాహన, అప్రమత్తత కలిగి ఉండటం ద్వారా ప్రాణాంతక కాలేయ క్యాన్సర్ వంటి ముప్పుల నుండి సురక్షితంగా బయటపడవచ్చు అని వివరించారు.?గత కొన్నేళ్లుగా 'జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్' నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ,సమాజంలో ఆరోగ్య చైతన్యం నింపుతోందని స్థానికులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్లినిక్ సిబ్బంది,ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో పార్టీలో చేరిక**

**గాంధారి :** ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో గాంధారి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో గాంధారి మండల మాజీ వీడీసీ అధ్యక్షుడు నాగులూర్ మల్లేష్, వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు జింగూరి సురేష్, వార్డు సభ్యుడు గంగి రవి, బెల్లాయి అశోక్, చేద్మల్ సాయిలు, బాలరాజుగారి శ్రీకాంత్, పెద్దబూరి రాములు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్ , ఏఎంసీ చైర్మన్ పరమేష్ , గాంధారి పీఏసీఎస్ చైర్మన్ పెద్ద బురి సాయికుమార్ , మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్ , ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం పరిరక్షణకు ప్రాధాన్యం

**రఘునాథపాలెం మండలం లో నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన టి,కరుణాకర్**



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** రఘునాధపాలెం మండల పరిధిలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్‌హెచ్‌ఓగా సీఐ కరుణాకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు పని చేసిన సీఐ ఉస్మాన్ షరీఫ్ ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ బదిలీ కావడం తో ఈయన స్థానం లో ఖమ్మం నుంచి టీ.కరుణాకర్ బదిలీ పై రఘునాధపాలెం మండలం కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు తోడ్పడాలని కోరారు.

# పదోన్నతితో ఇంటెలిజెన్స్ ఏఎస్ఐగా మొహమ్మద్ సలీం బాధ్యతలు

**హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐగా పదోన్నతి**

**సహచరులు, ప్రజాప్రతినిధుల అభినందనలు**



మధిర ప్రజా జ్యోతి ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన మహమ్మద్ సలీం పదోన్నతి పొంది అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)గా నియమితులయ్యారు. పదోన్నతి అనంతరం మధిర ఇంటెలిజెన్స్ విభాగంలోనే ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, సమర్థతను కనబరిచినందుకు ఆయనకు ఈ పదోన్నతి లభించిందని సహచరులు పేర్కొన్నారు. మధిర ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ, సమాచార సేకరణలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సహచర సిబ్బంది, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు మహమ్మద్ సలీంను అభినందించి, నూతన బాధ్యతల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మధిరలోనే తిరిగి బాధ్యతలు స్వీకరించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎల్లారెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా నాగం గంగారం ఖరారు....

**నేడు ప్రమాణస్వీకారం**

**ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా దేవునిపల్లి గ్రామానికి చెందిన నాగం గంగారం, మాత్తమల్ సొసైటీ చైర్మన్ గా బి.జైపాల్ రెడ్డిని నియమిస్తూ ఉన్నతధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. నాగం గంగారం సాధారణ రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి, వ్యవసాయ నేపథ్యం కలిగిన వారని ఆయన ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ తండ్రి కావడం గమనార్హం. ఈ సందర్భంగా నాగం గంగారం మాట్లాడుతూ....రైతుల సంక్షేమం కోసం, సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేడు ఉదయం ఎల్లారెడ్డి సొసైటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం ఉంటుందని సొసైటీ సీఈఓ విశ్వనాథ్ తెలిపారు.దింతో నాగం గంగారాం బాధ్యతలు చేపట్టనున్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో క్రమశిక్షణ ,మంచి

**అలవాట్లతో చిన్నారులకు విద్యాబోధన.**

**ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి.**





**చింతకాని. అక్టోబర్.5(ప్రజాజ్యోతి ).** అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలు బాధితులకు సేవలు అందిస్తూ చిన్నారులకు క్రమశిక్షణ, మంచి అలవాట్లు నేర్పిస్తూ ఆటపాటలతో విద్యా బోధన నిర్వహిస్తున్నామని చింతకాని సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. చింతకాని మండల పరిధిలోని నాగిలిగొండ 1,2 అంగన్వాడి కేంద్రాల పరిధిలో టీచర్లు అలివేలు మంగమ్మ, లేయమ్మా ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఏపూరి పద్మ సహాయ సహకారములతో అందించిన చీర సారె లతో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో సంధ్యారాణి మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అందరూ పాటించి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సర్పంచ్ ఏపూరి పద్మ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రశంసించారు. గర్భిణీలకు పుట్టినిల్లు, మెట్టినిల్లు వారు ఏ విధంగా సంస్కృతి సాంప్రదాయాల పాటిస్తూ సీమంతాలు నిర్వహిస్తారో అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఐసిడిఎస్ పర్యవేక్షణలో గర్భిణీలకు సాంప్రదాయ పద్ధతిలో చీర, సారె పూలు, పండ్లు చలిమిడి, పసుపు, కుంకుమ బొట్టు గాజులతో సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రొద్దుటూరు గ్రామ పల్లె దావకాన ప్రభుత్వ వైద్యురాలు మధు మై కు శ్రీమంతం చేయడం మధురానుభూతి కలిగిందన్నారు.

# గర్గుల్‌లో బీఆర్ఎస్‌లో చేరిన అంబేద్కర్ సంఘం నాయకులు

**గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు**

**కామారెడ్డి :** గర్గుల్ గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు చిట్టపురం రవి, నిమ్మ బాబులు, మద్దెల రాజేందర్, నిమ్మ గంగాధర్, చిట్టపురం శేఖర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గంప గోవర్ధన్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, క్లస్టర్ హెడ్‌మాస్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. విద్యారంగానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలో వాస్తవ మార్పు తీసుకురావాలని సూచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి విద్యా శాఖకు సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొంతమంది మండల విద్యాధికారుల పనితీరు అత్యంత నిరాశాజనకంగా ఉందని, పనితీరులో తక్షణమే మార్పు రావాలని, పనితీరు మెరుగు పడని పక్షంలో బాధ్యతల నుంచి తప్పించి సమర్థవంతంగా పనిచేసే ఇతరులకు అవకాశం కల్పించాల్సి వస్తుందని స్పష్టం చేశారు.మండల విద్యా శాఖాధికారులు తమ పరిధిలోని క్లస్టర్ హెడ్‌మాస్టర్లు, ప్రధానోపాధ్యాయుల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. తాను అధికారులకు అవసరమైన వనరులు, సౌకర్యాలు కల్పించగలనని, అయితే క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.క్లస్టర్ హెడ్‌మాస్టర్లు ఎఫ్.ఎల్.ఎన్. పై ప్రత్యేక దృష్టి సారించాలి.క్లస్టర్ హెడ్‌మాస్టర్లు క్షేత్రస్థాయి పర్యటనల్లో ఎఫ్.ఎల్.ఎన్. అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల, క్లస్టర్ స్థాయిలో నిర్వహించే సమీక్ష సమావేశాలను కేవలం సాధారణంగా కాకుండా నాణ్యతతో నిర్వహించాలన్నారు.ఏ సబ్జెక్టులో ఎఫ్.ఎల్.ఎన్. అభ్యసన సామర్థ్యం వెనుకబడి ఉంది, విద్యార్థుల సమస్యలను అధిగమించేందుకు ఇచ్చిన సూచనలు అమలు చేస్తున్నారా, ఇంకా మెరుగైన బోధనా విధానాలు ఏమైనా ఉన్నాయా అనే అంశాలను మండల, క్లస్టర్ స్థాయిలో క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు.నిపుణుల బృందాలు పాఠశాలలను సందర్శించి ఇచ్చే సూచనలను తప్పని సరిగా అమలు చేయాలని, నిపుణుల బృందాల ఫీడ్‌బ్యాక్‌ను క్లస్టర్ హెడ్‌మాస్టర్లకు కూడా అందించాలని తెలిపారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, దృష్టి పెట్టాలని సూచించారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే పవిత్రమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ప్రభుత్వం ప్రస్తుతం విద్యా రంగంపై అత్యంత సీరియస్‌గా దృష్టి సారిస్తోందని తెలిపారు. క్లస్టర్ హెడ్‌మాస్టర్లు క్షేత్రస్థాయిలో మార్పు తీసుకురాగల కీలక వ్యక్తులని, వారు తమ పరిధిలోని పాఠశాలల పనితీరును మెరుగుపరిచేలా పనిచేయాలని ఆదేశించారు.తదుపరి సమీక్షా సమావేశానికి ప్రతి క్లస్టర్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో క్లస్టర్ హెడ్ మాస్టర్ వారీగా నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రతి పాఠశాలకు ఎఫ్.ఎల్.ఎన్. యాక్షన్ ప్లాన్ రూపొందించాలి.ప్రతి పాఠశాల వారీగా ఎఫ్.ఎల్.ఎన్. అమలుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పాఠశాల స్థాయిలో, క్లస్టర్ స్థాయిలో, మండల స్థాయిలో సమీక్ష నిర్వహించేందుకు ప్రామాణికమైన ప్రత్యేక ఫార్మాట్లను సిద్ధం చేయాలని సూచించారు.ప్రతి పాఠశాలలో విద్యార్థుల అభ్యసన స్థాయి, ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారు, తీసుకుంటున్న చర్యలు, సాధిస్తున్న పురోగతి తదితర అంశాలను నిరంతరం నమోదు చేసి సమీక్షించాలని తెలిపారు.ఎఫ్.ఎల్.ఎన్. లో వాస్తవ పురోగతి సాధించాలి.విద్యా ఫలితాల్లో తెలంగాణ మరింత మెరుగైన స్థాయికి చేరుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం తెలంగాణ విద్యా ఫలితాల్లో 17వ స్థానంలో ఉందని, తెలంగాణ వంటి రాష్ట్రానికి ఈ స్థానం సరిపోదని పేర్కొన్నారు.ఎఫ్.ఎల్.ఎన్. లో కొన్ని అంశాల్లో 9 శాతం, 6 శాతం సామర్థ్య ఫలితాలు రావడం తగదని అన్నారు. ఇకపై ప్రతి నెలా విద్యార్థుల సామర్థ్యంలో



వాస్తవమైన పురోగతి కనిపించాలని ఆదేశించారు.గణాంకాలను పెంచి చూపించడం, వాస్తవ పరిస్థితులకు భిన్నంగా తప్పుడు సంఖ్యలు చూపించడం ఎట్టి పరిస్థితుల్లోనూ చేయరాదని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవ డేటా ఉండాలి.. అదే సమయంలో ప్రతి నెలా ఆ డేటాలో పురోగతి కనిపించాలి అన్నారు.విద్యా సంవత్సరం ముగిసే నాటికి కనీసం 80 శాతం మంది విద్యార్థులు నిర్దేశిత ఎఫ్.ఎల్.ఎన్. సామర్థ్యాలను సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు పక్కా ప్రణాళికతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కార్యక్రమాల అమలుపై ప్రత్యేక పర్యవేక్షణ క్షేత్రస్థాయి పర్యటనల్లో కొన్ని పాఠశాలల్లో ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా శిక్షణా కార్యక్రమాల అమలు అత్యంత నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొన్ని పాఠశాలల్లో సంబంధిత శిక్షణా సామగ్రిని కనీసం ప్రారంభించలేదని,కొంతమంది సిబ్బందికి కూడా వాటి అమలుపై పూర్తి అవగాహన లేదని అన్నారు.విద్యార్థులు కేవలం రెండు వ్యాయామాలు మాత్రమే పూర్తి చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. మండల విద్యా శాఖాధికారులు,క్లస్టర్ హెడ్‌మాస్టర్లు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి కార్యక్రమాల అమలును పర్యవేక్షించడంతో పాటు ఉపాధ్యాయులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలన్నారు.పాఠశాలల్లో ఇంటర్నెట్, కంప్యూటర్లపై తక్షణ నివేదిక ఇవ్వాలి.పాఠశాలల్లో ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసేందుకు నెల రోజుల క్రితమే నిధులు విడుదల చేసినప్పటికీ, కొన్ని పాఠశాలల్లో ఇప్పటికీ ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయకపోవడం ఏంటని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న కంప్యూటర్లు ఎన్ని ఉన్నాయి, ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న పాఠశాలలు ఎన్ని ఉన్నాయి, విడుదలైన నిధులను ఏ విధంగా వినియోగించారు అనే పూర్తి వివరాలతో తక్షణమే నివేదిక సమర్పించాలని ఆదేశించారు.పిఎం శ్రీ నిధులను సక్రమంగా వినియోగించాలి.పిఎం శ్రీ పాఠశాలలకు మంజూరైన నిధుల వినియోగంపై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులను పూర్తిస్థాయిలో సక్రమంగా వినియోగిస్తే భవిష్యత్తులో అదనపు నిధులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. నిధుల వినియోగం సక్రమంగా లేకపోతే అదనపు నిధులు ఎలా కోరగలమని ప్రశ్నించారు. ఇతర జిల్లాల్లో పిఎం శ్రీ నిధుల వినియోగం 100 శాతం పూర్తయినప్పుడు ఖమ్మం జిల్లాలో ఎందుకు ఆశించిన స్థాయిలో పురోగతి లేదో అధికారులు సమీక్షించుకోవాలని సూచించారు.పిఎం శ్రీ పాఠశాలల్లో మౌళిక వసతులు, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా నిధులను సక్రమంగా వినియోగించాలని, తద్వారా వచ్చే విద్యా సంవత్సరంలో ఆయా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పిఎం శ్రీ పాఠశాలల నిధుల వినియోగంపై ఎం. ఈ ఓ లు, ప్రధానోపాధ్యాయులు తదుపరి సమీక్షకు పి పి టి రూపంలో పూర్తి వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిధులతో సృష్టించిన ఆస్తులు, నిధులను ఏ విధంగా వినియోగించారు, విద్యార్థుల నమోదు ఎంత మేర పెరిగింది అనే వివరాలను పిపిటిలో పొందుపరచాలని సూచించారు.ఎంఈఓ లు,, క్లస్టర్ హెడ్‌మాస్టర్లు పిఎం శ్రీ పాఠశాలలను ప్రత్యేకంగా సందర్శించి, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలన్నారు.విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరుపై ప్రత్యేక దృష్టి

కొన్ని మండలాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు చాలా తక్కువగా ఉండటం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఖమ్మం అర్బన్, తల్లాడ,పెనుబల్లి,ముదిగొండ మండలాల్లో హాజరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. యూనిఫారాలు, పాఠశాలలకు సంబంధించిన నిధులు, క్యాడర్ కేటాయింపులు తదితర అంశాల్లో విద్యార్థుల హాజరు కీలకంగా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును మెరుగుపరిచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.పదవ తరగతిలో 99 శాతం ఫలితాలు లక్ష్యం

దీపావళి అనంతరం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గత సంవత్సరం పదవ తరగతిలో 95 శాతం ఫలితాలు సాధించామని, ఈ ఏడాది 99 శాతం ఫలితాలను లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సూచించారు.ముందుగా ప్రతి పాఠశాలలో, ప్రతి విద్యార్థి స్థాయిలో ఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించాలని ఆదేశించారు.బలహీనంగా ఉన్న విద్యార్థులను సంబంధిత ఉపాధ్యాయులు దత్తత తీసుకుని, వారికి ప్రత్యేకంగా బోధించి ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు.మన ఉపాధ్యాయులు విద్యాపరంగా ఎంతో బలమైన వారని, ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు పదవ తరగతి పరీక్షల్లో 60 నుంచి 70 మార్కులకు వచ్చే ప్రశ్నలను సులభంగా అంచనా వేయగల సామర్థ్యం కలిగి ఉన్నారని ,అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎందుకు ఫెయిల్ కావాలని ప్రశ్నించారు.గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలను పూర్తిగా విశ్లేషించి, తక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలలను గుర్తించాలని, ఆయా పాఠశాలల్లో ఫలితాలు తక్కువగా రావడానికి గల కారణాలను గుర్తించి వాటిని వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.విద్యా సమీక్షలకు ఉమ్మడి ప్రామాణిక ఫార్మాట్ రూపొందించాలి.విద్యాశాఖలో అన్ని స్థాయిల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించేందుకు ఉమ్మడి అంశాలు, ప్రమాణాలతో కూడిన కామన్ రివ్యూ ఫార్మాట్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రతి స్థాయిలో అదే ఫార్మాట్ ప్రకారం పాఠశాలల పనితీరు, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, విద్యా కార్యక్రమాల అమలు, మౌళిక వసతులు, గుర్తించిన సమస్యలు, తీసుకున్న చర్యలు, విద్యార్థుల అభ్యసన పురోగతిని నిరంతరం సమీక్షించే విధంగా వ్యవస్థను రూపొందించాలన్నారు.మండల స్థాయి, క్లస్టర్ స్థాయి సమీక్ష సమావేశాలను నాణ్యతతో నిర్వహించాలని, గత సమావేశంలో గుర్తించిన అంశాలపై తదుపరి సమావేశంలో సాధించిన పురోగతిని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.ఎఫ్ ఎల్ ఎన్ లో ఉత్తమ బోధనా పద్ధతులను పంచుకోవాలి.క్షేత్రస్థాయి పర్యటనల్లో ఎఫ్ ఎల్ ఎన్ అమలును పరిశీలించి, విద్యార్థుల్లో గుర్తించిన సమస్యలు, వాటి పరిష్కారానికి ఇచ్చిన సూచనలు, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు సాధారణంగా ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటికి ఉత్తమ పరిష్కార మార్గాలను రూపొందించాలన్నారు. మెరుగైన ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను ఇతర పాఠశాలల్లోనూ అమలు చేసేలా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి డి. వాసంతి, మండల విద్యాధికారులు, క్లస్టర్ హెడ్‌మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.